ప్రజాపక్షం

PRAJAPAKSHAM

స్తంభాద్రి భద్రాద్రి

సోమవారం | 15 | ఏప్రిల్ | 2024 పేజీలు 8


# బాధితులకు దక్కని భరోసా



**-ఇచ్చిన హామీని నిలబెట్టుకోని నేతలు**
**- చీమలపాడు ఘటనను మరిచిన బిఆర్ఎస్**
**- ఈ ప్రభుత్వమైనా ఆదుకునేనా**

**ప్రజాపక్షం/ కారేపల్లి :** ప్రమాద ఘటన జరిగిన సమయంలో అక్కడే ఉన్న నేతలు బాధితులకు అభయ హస్తం ఇచ్చారు. మేమున్నాం, మేము చూసుకుంటాం అంటూ చెప్పిన మాటలు ఆ దుఃఖ సమయంలో ఓదార్పు నిచ్చాయి. కానీ అప్పుడు తెలియదు బాధితులకు మరిచిపోతారని కానీ అచ్చు నాయకులు నాయకుల్లాగే వ్యవహరించారు. అధికారంలో చాలా నెలలు కొనసాగినా బాధితుల పరిహారం ఊసెత్త లేదు. గతేడాది ఏప్రిల్ 12న చీమలపాడు

మిగతా 2లో..







# సంపదల నిలయం.. రఘునాథపాలెం..!

- తరలిపోతున్న సంపద.. పంపకాలలో పోటీ
- మారిన తీరు.. అక్రమార్కుల కన్ను
- రెండు దశాబ్దాలలో ప్రకృతి సంపద లూటీ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఇప్పటి రఘునాథపాలెం మండలం ఒకప్పుడు ఖమ్మం అర్బన్ మండలంలో అంతర్భాగంగా ఒకట్రెండు గ్రామాలు మినహా సుజాతనగర్ నియోజక వర్గంలో ఉండేది. 2016లో రఘునాథపాలెం మండలంగా ఆవిర్భావించింది. ఎత్తయిన గుట్టలు, పచ్చిక బైళ్లు, ఎటు చూసినా పైరులు, అక్కడక్కడ మేకల, గొర్రెల మందలు, ప్రత్యేకమైన గిరిజన సంస్కృతి, మోట బావులు ఆ తర్వాత ఆయిల్ ఇంజన్లు, విద్యుత్ మోటార్లు, పెద్ద పెద్ద గ్రామాలు ఆ గ్రామాల చుట్టూ విశాలమైన మైదానాలు, అటవీ భూములు, బైరటీస్ లాంటి ఖనిజ సంపద రఘునాథపాలెం ప్రకృతి రమణీయ తకు పెట్టింది పేరుగా ఉండేది. ఇక రాజకీయాలకు వస్తే అంతా కమ్యూనిస్టు పార్టీయే. గ్రామాలకు గ్రామాలే సిపిఐకి ఏకపక్షంగా ఉండేవి. పంచాయితీ ఎన్నికలు వస్తే నాలుగు వంతుల గ్రామ పంచా యితీలలో ఒక్కో నామినేషన్ దాఖలయ్యేది అంటే అతిశయోక్తి కాదు. మహ్మద్ రజబ్ అలీ సుజాత నగర్ నుంచి నాలుగు సార్లు ప్రాతినిథ్యం వహించారు. పువ్వాడ నాగేశ్వర రావు, టివి చౌదరి, కూనంనేని సాంబశివరావు,వంకాయలపాటి వెంకయ్య,

మిగతా 2లో..



## పాలనపై మేము చర్చకు సిద్ధం..
# మీరు సిద్ధమా...

**-భావ స్వేచ్ఛను హరించిన బిఆర్ఎస్**
**-అంబేడ్కర్ ఆలోచనలతో రాష్ట్రంలో పాలన**
**-ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేని బిఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదు**
**-మీడియా సమావేశంలో మల్లు భట్టివిక్రమార్క**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్రంలో మూడు నెలల పాలనపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నాం, పదేళ్ల పాలనపై బిఆర్ఎస్ చర్చకు సిద్ధమా అని బిఆర్ఎస్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో భావ స్వేచ్ఛ లేకుండా బిఆర్ఎస్ హరించివేసిందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిం దని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి సచివాలయంకు రాకుండా పాలన చేసి ఇప్పుడు నీతి సూత్రాలు వల్లెవేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన తెలి పారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి

మిగతా 2లో..

## ట్యాపింగ్ దోషులకు
# శిక్ష తప్పదు

**-ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తాం**
**-అభ్యర్థి ఎవరైనా గెలుపు కాంగ్రెస్‌దే..**
**-వైరాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆది వారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రెవిన్యూ శాఖమంత్రి ఖమ్మం పార్ల మెంటరీ నియోజకవర్గ ఇంచార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మే 17న జరిగే ఖమ్మం పార్లమెంటరీ ఎన్ని కల్లో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా సరే భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

మిగతా 2లో..

## భద్రాద్రి రామాలయంలో
# ఘనంగా గరుడ ధ్వజాదివాసం

**- ఊపందుకున్న పెళ్లి పనులు**
**- విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న ఆలయం**



ప్రజాపక్షం/భద్రాచలం : శ్రీరామ నవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో ఆదివారం గరుడ ధ్వజాదివాసం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయాన్నే సూర్య భగవానునికి పూజలు చేసి అగ్నిని సమీకరించారు. యాగశాలలో మండల లేఖనము నిర్వహించారు. అనంతరం జీయర్ మఠం వద్ద సాయంత్రం గరుడ ధ్వజ పఠాన్ని ప్రత్యేక పూజల నడుమ ఆవిష్కరించారు. ధ్వజ పటాన్ని మంగళవాయిధ్యాలు, స్వస్తి వాచనమంలతో ఆలయానికి తీసుకొచ్చారు. మూల వరుల సమక్ష్యంలో స్వామివారికి చూపించి పట దోషాలను పరిహారం చేయాలని రుత్వికులు వేడుకున్నారు. అనంతరం ఛాయా దివాసం, పంచశయా దివాసం, కుంభస్థానం, తత్వన్యాస హోమం ఘనంగా జరి పించారు. ఈ సందర్భంగా తూర్యఘోషారావములతో

మిగతా 2లో..

# సంపదల నిలయం రఘునాథపాలెం

**(మొదటిపేజీ తరువాయి)**
దొండపాటి వెంకయ్య, మద్దినేని కోటయ్య, బొమ్మిశెట్టి నారాయణ, నెల్లూరి చంద్రయ్య, పరుచూరి లక్ష్మీ నారాయణ, రావెళ్ల దుర్గాపులు, కూరాకుల నర్సయ్య, బండి సత్యం, మంగ్యా నాయక్, జాబ్లా మొదలైన కమ్యూనిస్టు నాయకులు ఈ ప్రాంత ప్రజలకు తలలో నాలుకలో ఉండేవారు. 2009లో సుజాతనగర్ నియోజక వర్గం అంతర్థానమై ఈ ప్రాంతం ఖమ్మం నియోజక వర్గంలో కలవడం, స్థిరాస్థి వ్యాపారం పెరిగిపోవడం, భూముల ధరలకు రెక్కలు రావడంతో రఘునాథపాలెం ముఖ చిత్రమే మారిపోయింది. రఘునాథపాలెం మండలంలో ఉండే ఎత్తయిన గుట్టలు ఇప్పుడు బొందలగడ్డలని తలపిస్తున్నాయి. మట్టికి విలువ ఎప్పుడైతే వచ్చిందో అక్రమార్కుల కన్ను ఈ గుట్టలపై పడింది. అధికారికంగానో, అనాధికారికంగానో ప్రభుత్వ అవసరాలకో, ప్రైవేటు స్థలాల అభివృద్ధి కో కానీ గుట్టలు మాత్రం కొవ్వొత్తిలా కరిగిపోయాయి. రఘునాథపాలెం మండలంలో ఉన్నన్ని ప్రభుత్వ, అసైన్డ్ భూములు అవశేష ఖమ్మంజిల్లాలో ఏ మండలంలో లేవంటే అతిశయోక్తి కాదు. ఖమ్మం నియోజక వర్గంలో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరించిన తర్వాత అక్రమార్కుల కన్ను ఈ భూములపై పడింది. అసైన్డ్ భూములను కొనుగోలు చేసి పట్టాలు చేయించుకున్నారు. వాటిల్లోనే జబర్దస్త్‌గా వెంచర్లు వేసి కోట్ల రూపాయలు పోగేసుకున్నారు. ఇక ప్రభుత్వ భూముల సంగతి చెప్పనలవి కాదు. ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ అక్రమించేశారు. చెరువు శిఖాలు, అసైన్డ్ భూముల్లో వెంచర్లు వేసి ప్లాట్లు విక్రయించారు. దీనికి సంబంధించి ఫిర్యాదులు అందినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికీ అసైన్డ్ భూముల్లో వెంచర్లు వేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం రఘునాథపాలెం మండలం ఏది ప్రభుత్వ భూమి ఏది అసైన్డ్ భూమి, ఏది పట్టా భూమో విడగొట్టడం అంతా తేలిక కాదు. ఎందుకంటే ఇక్కడ అటవీ, అసైన్డ్, ప్రభుత్వ భూములకు కూడా రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చేశారు. బహుశా ఈ మండలంలో జరిగినన్ని భూ వివాదాలు కూడా ఏ మండలంలో జరగలేదు. ఖమ్మంలో ప్రభుత్వ అవసరాల కోసం భూమి కావాలంటే ఏ అధికారి అయినా, ప్రజా ప్రతినిధి అయినా రఘునాథపాలెం వైపు చూడాల్సిందే. రఘునాథపాలెం గుట్టల్లో ఖమ్మం నగరానికి అత్యంత సమీపంలో బైరటీస్ ఖనిజ సంపద కూడా ఉండేది. 2004, 2014 మధ్య ఆంధ్రా ప్రాంతానికి చెందిన కొంత మంది ఇక్కడి బైరటీస్ ఖనిజాన్ని యధేచ్చగా తరలించారు. గడిచిన 20 ఏళ్ల కాలంలో కమ్యూనిస్టు పార్టీ క్రమేపి బలహీనపడడం బిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్ పార్టీలు ఈ మండలం నుంచి నియోజక వర్గ స్థాయి నాయకులుగా ఎవరు ఎదగక పోవడం కొద్ది మంది ఆయా పార్టీలలో ఎదిగినా మండలాలకే పరిమితం కావడంతో వలసవాదుల పెత్తనం ఈ మండలం పై పెరిగింది. ప్రతి చిన్న విషయానికి ఇతరులు ఈ మండల ఆర్థిక వనరుల పైనా, రాజకీయాల పైనా జోక్యం చేసుకుంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి రాజకీయంగా పెత్తనం చేసే వారితోనే ఇక్కడి ప్రకృతి సంపద లూటీ జరిగిందన్న తీవ్రమైన ఆరోపణలు వినవస్తున్నాయి. రాజకీయ పలుకుబడికి అధికార యంత్రాంగం తలొగ్గడం ఈ మండల ముఖచిత్రాన్ని మార్చివేసింది. పంపకాలు, వాటాలు తరచూ వివాదాలు ఈ మండలంలో నిత్యకృత్యమయ్యాయి. అధికారాన్ని, ప్రజాప్రతినిధిని బూసిగా చూపి వీలైనంత వరకు దోచుకుని దాచుకునే వారి సంఖ్య పెరిగిపోతుంది. ఆ ధోరణి చాలా మంది అధికారులను బదిలీ చేయిస్తే మరి కొందరు ప్రజాప్రతినిధులను అబాసుపాలు చేసింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం భూ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ, ప్రజా సంపదను కాపాడడానికి ప్రాధాన్యతనివ్వాలని తన, పర బేధం పాటిస్తే గతమే పునరావృతం అవుతుందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

# పాలనపై మేము చర్చకు సిద్ధం.. మీరు సిద్ధమా...

**(మొదటిపేజీ తరువాయి)**
పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టివిక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ విద్యుత్ రంగాన్ని గందరగోళంలోకి నెట్టివేసిందని ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి ఇప్పుడు రాష్ట్రాన్ని ఏలుతున్నారని కెసిఆర్ దిగజారుడు మాటలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. మూడు నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం, పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై బిఆర్ఎస్ సిద్ధంగా ఉందా అని భట్టి సవాల్ విసిరారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుల పేరుట లక్షల కోట్లు రుణాలు తెచ్చి ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని, భద్రాద్రి, యాదగిరి పవర్ ప్రాజెక్టులకు టెండర్లు లేకుండానే నామినేషన్ పద్ధతిపై నిర్మాణ అవకాశాలను కల్పించారని ఆయన తెలిపారు. మాయ మాటలు చెప్పి బురిడి కొట్టించడంలో కేసిఆర్ దిట్ట అని బొగ్గు దొరికే చోట కాకుండా 350 కిలో మీటర్ల దూరంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వెనక ఉన్న మతలబు ఏమిటని భట్టి ప్రశ్నించారు. బిఆర్ఎస్ తప్పిదాల కారణంగా రూ. 25వేల కోట్ల నుంచి యాదాద్రి పవర్ ప్లాంట్ వ్యయం రూ. 35వేల కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు. సోలార్ విద్యుత్‌ను యూనిట్ 59 పైసలకే తయారవుతుందటే తొమ్మిది రూపాయల వ్యయంతో తయారయ్యే ఎన్‌టిపిసి విద్యుత్ అవసరమా అని భట్టి ప్రశ్నించారు. అంబేద్కర్ ఆలోచనలతో రాష్ట్రంలో పాలన సాగుతుందని ఆయన మార్గాన్ని అనుసరించడమే ఆయనకు ఇచ్చే నివాళి అని విక్రమార్క తెలిపారు. ప్రపంచ మేధావిగా పేరొందిన అంబేద్కర్ ఆలోచనలతో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా నిర్మించబడిందని భట్టి తెలిపారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ పరితపించారని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడమంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనని భట్టి స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో పంచాయితీ రాజ్ సంఘటన్ కన్వీనర్ కిరణ్ ముగబాత్సన్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, కాంగ్రెస్ ప్రజా సంఘాల నాయకులు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

**(మొదటిపేజీ తరువాయి)** ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ దేశ ప్రజల కోసం దేశ భవిష్యత్తు కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేయలేదని వారు మరణించినప్పుడుఇద్దరు చిన్ని పిల్లలను సంకలో పెట్టుకొని సోనియాగాంధీ ఈ దేశం భవిష్యత్తు కోసం నిలబడ్డారని కాంగ్రెస్ పార్టీని కాపాడాలని అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయాలని అనుకుంటే 20 సంవత్సరాల క్రితమే ప్రధానమంత్రి అయ్యేవాడని కాని అలా చేయకుండా పార్టీలో ఉన్న సీనియర్లు ఇచ్చి కుటుంబ ఖ్యాతిని చాటి చెప్పారని అన్నారు. దేశంలో పది సంవత్సరాల అధికారం ఇచ్చినా బిజెపి పార్టీ కులమతాలను రెచ్చగొట్టి అయోధ్య పేరుతో రామనామం పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తుందని ధ్వజమెత్తారు. గడిచిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరి కష్టంతో పార్టీ ఐక్యతతో ఇందిరమ్మ రాజ్యాన్ని తెలంగాణలోకి అధికారంలోకి తీసుకొచ్చి దొంగల రాజ్యానికి స్వస్తి చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేశామని మరికొన్ని వాటిని అమలు చేస్తామని తెలిపారు. రరూ.7లక్షల కోట్లు అప్పులు చేసి కెసిఆర్ ఈ రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టారని ఆ అప్పులన్నింటిని అధిగమించి అభివృద్ధి వైపు ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నాతో పాటు పెద్ద ఎత్తున ఎంతోమంది ఫోన్‌లు ట్యాప్ చేసిన ఘనత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఫోన్‌లు ట్యాపింగ్‌లో అప్పటి మంత్రులైన ముఖ్యమంత్రి అయిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి ఏదని ప్రభుత్వం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఘాటుగా అన్నారు. మిషన్ భగీరథ పేరుతో రూ.46వేల కోట్ల నిధులను దుర్వినియోగం చేసి 60% ప్రజలు కూడా నీళ్ళు అందించలేదని కాని ఇందిరా రాజ్యంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని అన్నారు. లక్షల కోట్ల రూపాయలతో కట్టిన ప్రాజెక్టులు నాణ్యత లోపంతోనే నిర్మించారని, కాళేశ్వరం ప్రాజెక్టు పగిలిపోతే తప్పు కప్పుపుచ్చుకునేందుకు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అంతకముందు మొత్తం చేసింది కెసిఆర్ కాదా కరువు కెసిఆర్‌కే సంబంధించింది కాదా అని అన్నారు. రైతులకు ఎప్పుడు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. చత్తీస్‌ఘడ్‌తో దొంగ విద్యుత్ ఒప్పందాలు చేసుకొని ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ధరణి పోర్టల్ పేరుతో పెద్ద ఎత్తున భూములను ఆక్రమించుకున్నారని కబ్జాలు చేశారని, కేవలం భూములు ఆక్రమణ కోసమే ధరణి పోర్టలను తీసుకొచ్చిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. కష్టపడి పనిచేద్దాం అధిక మెజార్టీతో అభ్యర్థి ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం సోనియాగాంధికి గిఫ్ట్ ఇవ్వామని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అప్పుల నుంచి రాష్ట్రాన్ని విడిపించుకుంటున్నామని అన్నారు. వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున గృహాలు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటిని కోరారు. పోదు భూములు సాగు కోసం ఐటిడిఏ నుండి కరెంటు ఇవ్వాలని మోటార్లు ఇప్పించాలని, గత ప్రభుత్వంలో ఐటిడిని పూర్తిగా నాశనం చేసిన ఘనత కెసిఆర్‌కి దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, రాయల నాగేశ్వరరావు, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, పగడాల మంజుల, ఫణితి సైదులు, దాసరి దానియేలు, పొదిలి హరినాథ్, తుళ్లూరు బ్రహ్మయ్య, పమ్మి అశోక్, బొళ్ళ గంగారావు, పల్లపు కొండలు, ఐదు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధితులకు దక్కని భరోసా

**(మొదటిపేజీ తరువాయి)**
గ్రామంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరుగుతున్న సమయంలో ఒక ఇంట్లో పేలిన సిలెండర్ బీభత్సాన్ని సృష్టించింది. నలుగురు మృతిచెందగా మిగిలిన వారు అంగ వైకల్యానికి గురయ్యారు. అప్పటి ప్రభుత్వం నామ మాత్రంగా పరిహారం అందించింది.ఈ ఘటనలో కాళ్లు పోగొట్టుకున్న వెంకటయ్య తండాకు చెందిన అంగోత్ కుమార్, రేలకాయలపల్లికి చెందిన భాస్కర్ కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. సంపాదించి కుటుంబాన్ని పోషించే వారు అంగవైకల్యానికి గురికావడంతో ఆ కుటుంబాల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఈ ఘటనలో మృతిచెందిన స్టేషన్ చీమలపాడుకు చెందిన రమేష్ కుటుంబ పరిస్థితి పరిశీలిస్తే కండ్ల వెంట నీరు కారుతున్నాయి. ఆయన భార్య తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఇప్పుడు ఆ కుటుంబం అప్పుల పాలైంది. రేలకాయలపల్లికి చెందిన ధర్మసోత్ లక్ష్మణ్ కుటుంబ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. నలుగురు ఆడపిల్లలు ఉన్న కుటుంబంలో ఉండడానికి సరైన ఇల్లు కూడా లేదు. ఇదే ఘటనలో మృతి చెందిన మాంగ్యా కుటుంబ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. గత ప్రభుత్వం హామీలిచ్చి వదిలేసింది. కానీ ప్రస్తుత పాలకులైనా చీమలపాడు బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఆర్థికంగా చేయూతనిచ్చి కుటుంబ పోషణకు దోహద పడాలని కోరుతున్నారు. పిల్లల ఉద్యోగ అవకాశాలు, విద్యా అవకాశాలకు తోడ్పాటు నందించాలని కోరుతున్నారు.

# భద్రాద్రి రామాలయంలో ఘనంగా గరుడ ధ్వజాదివాసం



**(మొదటిపేజీ తరువాయి)**



వేద పఠనాలతో జాగం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు రామాలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఇది అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఈ కార్యక్రమంలో సంతానం లేని మహిళలకు గరుడ ప్రసాదాన్ని ఇస్తారు. ఈ ప్రసాదాన్ని స్వీకరించడం వల్ల సంతాన ప్రాప్తి కలుగుతుందనే నమ్మకంతో వేలాది మంది మహిళలు ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆలయానికి చేరుకుంటారు.

**ఊపందుకున్న కళ్యాణ పనులు...**
ఈనెల 17న జరిగే శ్రీరామ నవమి, 18న నిర్వహించే పట్టాభిషేక మహోత్సవానికి సంబంధించిన పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే రామాలయం నుండి బ్రిడ్జీ సెంటర్ వరకు ఛాందినీ వస్త్రాలతో వేసవి పందిళ్లు వేశారు. పట్టణంలోని ప్రతీ కూడలిలో కళ్యాణ బోర్డులను అమర్చారు. గోదావరి వంతెన, కూనవరం రోడ్, చర్ల రోడ్, మోరంపల్లి బంజర్, బిపిఎల్ క్రాస్ రోడ్, బూర్గంపాడు సారపాక తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున స్వాగ ద్వారాలు ఏర్పాటు చేశారు. రామాయణ ఘట్టాలను తెలిపే హోర్డింగ్‌లు అమర్చారు. బస్టాండ్, గోదావరి తీరం, అయ్యప్ప స్వామి టెంపుల్, కోర్టు ప్రాంగణం, తానీషా మండపం, అంజనేయ పార్కుతో పాటు మార్కెట్ యార్డ్, గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. గోదావరి తీరంలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు, గోదావరి నదిలో దిగి స్నానాలు చేయలేని వారి కోసం రెండు వందల పంపులు, తాత్కాలిక మరుగుదొడ్లు, గోదావరి తీరంతో పాటు క్రాపా రామ లక్ష్మమ్మ ప్రాంగణంలో తాత్కాలిక వసతి సదుపాయం కల్పిస్తున్నారు. ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేస్తూ వాటి వద్ద అందరికీ సులువుగా తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 2 లక్షల లడ్డూప్రసాదాలను తయారు చేస్తున్నారు. మిథిలా స్టేడియం ప్రాంగణంలో రంగురంగుల వస్త్రాలతో పందిళ్లు ఏర్పాటు చేశారు. స్టేడియాన్ని సెక్టార్లుగా విభజించే పనులు సాగుతున్నాయి. కళ్యాణ మండపాన్ని ప్రత్యేకంగా శుద్ధి చేస్తున్నారు. వేసవిలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్ ఆధ్వర్యంలో దేవస్థానం ఇఒ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

**విద్యుత్ కాంతులతో ఆలయం...**
శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాచల రాముల వారి ఆలయం విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతోంది. ఆలయ చుట్టు ప్రాకారాలతో పాటు గాలిగోపురానికి రంగురంగుల దీపాలు అలంకరించి వెలిగించారు. దీంతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరం నెలకొంది. చుట్టు ప్రకారాలకు సైతం లైటింగ్ అమర్చి దేవతా మూర్తుల ఫోటోలు వెలిగేలా చేశారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలకు చేరుకున్న వారు దీపకాంతులను చూసి భక్త భావానికి లోనవుతూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తున్నారు. గోదావరి అవతలి తీరం వైపు కూడా రామాలయ కాంతులు కనిపిస్తుండటంతో భద్రాచలం చేరుకునే ప్రజలు పది కిలోమీటర్ల దూరం నుండే రామనామ సంకీర్తనలు చేస్తూ పుణ్యక్షేత్రంలోనికి అడుగు పెడుతున్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

## అంబేడ్కర్‌కు నివాళులర్పించిన కలెక్టర్ గౌతమ్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారు చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఆదివారం డా॥ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ విపి గౌతమ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. చాలా దేశాల్లో రాజ్యాంగం కొత్త తరాలకు కాలం చెల్లినదిగా మారడంతో తిరిగి కొత్త రాజ్యాంగం రూపకల్పన చేశారని కానీ మన భారత రాజ్యాంగం నేటికి అనుసరణీయంగా ఉండి ఒక దిక్సూచిగా ఉందన్నారు. రాజ్యాంగం మేరకే కొత్త రాష్ట్రాలు, తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. డా॥ బిఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని, రాజకీయ వేత్త, సామాజిక వేత్త, ఆర్థిక వేత్త గొప్ప స్కాలర్ అని కొనియాడారు. తాను నాలుగేళ్ల క్రితం ప్రతి ఏడాది అంబేద్కర్ రచించిన ఒక పుస్తకం చదవాలనుకున్నానని దానిని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ విపి గౌతమ్




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ ఎన్నికల సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ విపి గౌతమ్ నూతన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన లోక్‌సభ ఎన్నికల సహాయక కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల సహాయార్థం సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సహాయక కేంద్రంలో ఎన్నికల సంఘం నుండి పంపబడిన నామినేషన్ పత్రాలు అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు వారికి నామినేషన్ పట్ల సందేహాలు ఉంటే నివృత్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోటీ అభ్యర్థులు, ప్రపోజర్ల ఓటు ఉన్నది ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్లు తెలుపుటకు సహాయక కేంద్రంలో అందుబాటులో ఉందన్నారు. నామినేషన్‌తో జతపర్చు పత్రాల పట్ల అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం కొరకు ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం పరిశీలించారు. రఘునాథపాలెం, బల్లేపల్లి రెవెన్యూ పరిధిలో 43 ఎకరాల్లో నిర్మించనున్న వైద్య కళాశాల స్థలాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణ ప్లాన్‌లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ స్థలాలను పరిశీలించారు. హైవేకు కళాశాల ప్రధాన భవనం ఫేసింగ్ ఉండి విజుబుల్‌గా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిపాదిత స్థలాన్ని అంతా కలియ తిరిగి అధికారులకు కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రాజేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యాంప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండల తహసీల్దార్లు సిహెచ్ స్వామి, లూథర్ విల్సన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ విపి గౌతమ్ ఖమ్మం అర్బన్ పరిధిలోని ఖానాపురం సర్వే నెం. 37లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ చర్యలను కలెక్టర్ తనిఖీ చేశారు. స్థలాలకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, సిసి కెమెరాలను కలెక్టర్ పరిశీలించారు. విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. ఫెన్సింగ్ చేసి రక్షణ చేసిన స్థలాల్లో స్థానిక పిల్లలు, యువతకు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్ వేసి సిసి కెమెరాల ఏర్పాటు తదితర చర్యలు వెంటనే చేపట్టి నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు





**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** మండలంలోని ఊరు,వాడలలో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా,అంబేద్కర్ సంఘాల నేతలు, యువకులు అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఇందులో భాగంగా కొండాపురం పంచాయతీపరిధిలోని సీతరాంపురం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న నూతన అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించుకుని, నివాళులర్పించారు. తెల్దారుపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆ గ్రామ ఎంపిటీసి తమ్మినేని మంగతాయి తన కుమారుడు కాంగ్రెస్ యువజన నాయకుడు తమ్మినేని నవీన్, దివంగత నేత తమ్మినేని కృష్ణయ్య అభిమానులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బారుగూడెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పొన్నెకంటి యాకుబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్,టిఆర్ఎస్, టిడిపి, సిపిఎం శ్రేణులు నివాళులర్పించారు. తల్లంపాడులో అంబేద్కర్ చిత్రపటానికి ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకుడు అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉసికల లక్ష్మి ప్రసాద్, ఉసికల సంపత్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు వీరెల్లి అప్పారావు హాజరయ్యి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలిశెట్టిగూడెంలో పుల్లూరు గౌతమ్‌శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి బచ్చలకూరి బాలరాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలేపల్లిలోని డబుల్‌బెడ్‌రూంల వద్ద కెవిపిఎస్(కులవివక్షతపోరాటసమతి)ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా చింతపల్లి,తీర్థాల, పొన్నెకల్లు, ఎంవీ,పాలెంతో పాటు తదితర గ్రామాలలో విగ్రహాలు,చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, భూక్య సురేష్‌నాయక్, దండ్యాల వెంకటేశ్వరరావు, నాగండ్ల శ్రీనివాసరావు, బొడ్డు ఉపేందర్, భాస్కర్, వీరబాబు, శ్రీను, ఉప్పలయ్య, మహేష్, టిడిపి,సిపిఎం,బిఆర్ఎస్ నాయకులు గంధసిరి రవి, శ్రీనివాసరావు, వెంకటనారాయణ, ఉపేందర్, వీరన్న, మల్లయ్య, చంద్రయ్య, శ్రీకరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డా॥ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపి సునీల్ దత్ పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన సేవలు అనితర సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, ఏఆర్ ఏసిపి నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు సతీష్, హనుక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ చెరుకుపల్లి భాస్కర్, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేశారు. తొలుత అక్కడి(అంబేద్కర్‌భవన్‌గ్రంథాలయం)లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నెకంటి రామకృష్ణ, కోటయ్య, వేర్పుల బ్రహ్మం, మేళ్లచెర్వు బ్రహ్మం, పొన్నెకంటి చక్రవర్తి, పొన్నెకంటి రమేష్, పొన్నెకంటి అఖిల్, వేర్పుల మురళి, మామిడాల కిరణ్, నారపాటి రవికుమార్, ఆరెంపుల సతీష్, మేళ్లచెరువు రవి, బొబ్బిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** బడుగుల ఆశాజ్యోతి డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ అని పలువురు కొనియాడారు. నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాలలో భారత రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ జయంతి కార్యక్రమను ఘనంగా నిర్వహించారు. మండలం లో ని బైరవునిపల్లి లో పలువురు నివాళులు అర్పించారు. నేలకొండపల్లి లో దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్ లో ఏస్పై కోడేత్రాచు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖాసిం, ముడసు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బోదుల బండ లో దళిత సంఘం ఆధ్వర్యంలో జయంతి ని నిర్వహించారు. నాచేపల్లి, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర ప్రాంతంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సేవలు విస్తృతం చేస్తాం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సేవలు మారుమూల లో కూడ విస్తృతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సొసైటీ కార్యాలయం లో సర్వసభ్య సమావేశం ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు....ప్రజాహిత కార్యక్రమాలు తిరుగులేకుండా చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. విద్య, వైద్యం కు మరింత ప్రాధాన్యత కల్పించేందుకు సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. గత పాలకవర్గాలు చేపట్టిన సేవా కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.ప ప్రతీ గ్రామంలో సొసైటీ కార్యక్రమాలు ఉండేలా చర్యలు తీసుకోబుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, ఉపాధ్యాక్షులు రవీంద్ర, గంగాధర్, ఈసీ సభ్యులు రేలా నరసింహారెడ్డి, జగన్‌మోహన్‌రావు, వెంకటరమణ గుప్తా, యలమద్ధి లెనిన్, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ..దంపతులకు గాయాలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రోడ్డు ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలయ్యాయి. మంగాపురంతండా గ్రామానికి చెందిన భూక్యా సీతారాములురమాదేవి అనే దంపతులు పైనంపల్లి వద్ద సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీ లో పని చేసేందుకు బైక్ పై వెళ్తుండుగా...ఎదురుగా మరో బైక్ వచ్చి డీకొట్టింది. దీంతో ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని 108 ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను బూర్గంపాడు మండలంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపాడు పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షులు చిప్పారాజు, బీసీ సంఘం మండల అధ్యక్షులు దాసరి సాంబ, మాజీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్‌రెడ్డిలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాసికంటి నాగమురళి, పోలుకొండా ప్రభాకర్, కేసుపాక రాజేష్, మాజేటి లక్ష్మ ణ్, మండల మహిళా ప్రధాన కార్యదర్శి భూక్య సుగుణ, నాయకులు కేసుపాక మహేష్, పుట్టి ప్రసాద్, ముదిగొండ బాలకృష్ణ, బాబు, కేసుపాక రాజు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**తాళ్ళగొమ్మూరులో ....**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని తాళ్ళగొమ్మూరు గ్రామంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బెల్లంకొండ వాసుదేరావు, పాటి నారాయణరెడ్డి, లేడా సాంబశివరావు, లాలు, తేజావత్ రాము, కేసనపల్లి బేబి, తేజావత్ అరుణ, చల్లకోటి రంజిత్, జాన్సన్, బెల్లంకొండ మనోజ్, సజ్జు, దాసరి గోపాల్, ప్రసాద్, వెంకటేశ్వరరావు, ఎండి ఖాన్, కందుకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఆదివారం స్థానిక ప్రధాన సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ప్రజాప్రతినిధుల అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అదే విధంగా ఆయనపాలెం గ్రామంలో మాజీ ఎంపిటిసి చేపలమడుగు లక్ష్మ ణరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్‌పిటిసి కొణకండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి ధారా బాబు, రాయి రాజా, తిరుపతి, నాయకులు కొదుమూరి దయాకర్‌రావు, భూపతి రమేష్, సత్తి నాగేశ్వరరావు, గద్దం శ్రీను, లక్ష్మీ నారాయణ, ప్రసాద్, రామ్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

# వివిసి ట్రస్టు సేవలు అభినందనీయం

**ఘనంగా వీరయ్య చౌదరి 25వ వర్ధంతి**







**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వివిసి ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం వివిసి గార్డెన్‌లో ఆదివారం వెంకటరమణ ఆటో మొబైల్స్ ఫౌండర్ వంకాయలపాటి వీరయ్య చౌదరి 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వీరయ్య చౌదరి మొదటి నుంచి కాంగ్రెస్ వాది, అపర మేధావి అని కొనియాడారు. ఆయనతో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. సలహాలు, సూచనల కోసం ఆయనను సంప్రదించేవాడినని మంత్రి తెలిపారు. ఆయన స్థాపించిన వివిసి సంస్థలు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో విస్తరించాయన్నారు. వీరయ్య చౌదరి స్థాపించిన వివిసి సంస్థను వివిసి రాజా మరింత విస్తరించి వాళ్ల నాన్న పేరుతో ట్రస్టు స్థాపించి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. 25వ వర్ధంతి సందర్భంగా తన చేతుల మీదుగా ఉచితంగా మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. నీటి ఇబ్బందులు లేకుండా పేద ప్రాంతాల్లో తాగునీటి సరఫరా చేయాలని తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. వివిసి ట్రస్టు సేవలు ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా మరింత చేరువ కావాలని వారికి తన వంతుగా సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. మరో ముఖ్య అతిథి డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ వివిసి సంస్థ వ్యవస్థాపకులు వంకాయలపాటి వీరయ్య చౌదరి పుట్టింది తన నియోజక వర్గం నాగులవంచ గ్రామంలో అన్నారు. ఆ గ్రామానికి వివిసి ట్రస్టు ద్వారా అన్ని ముఖ్యమైన సదుపాయాలు నా చేతుల మీదుగా వివిసి ట్రస్టు ద్వారా అందించడం జరిగిందన్నారు. నాగులవంచ పంచాయితీకి వైకుంఠ రథం, ఫ్రిజర్, ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఇలా అనేక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఏ చిన్న అవసరం వచ్చినా మేమున్నామని వివిసి ట్రస్టు ద్వారా వివిసి రాజా ముందుకు రావడం అభినందనీయమన్నారు. వివిసి ట్రస్టు ఛైర్మన్ వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా) మాట్లాడుతూ మా నాన్న స్థాపించిన ఈ వివిసి గ్రూప్స్ తెలంగాణ వ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సంస్థను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అందుకు సహకరించిన ఉద్యోగులు, కస్టమర్లకు ఎంతో రుణపడి ఉంటామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వివిసి ఫ్యామిలీ ఎప్పుడు ముందుంటుందన్నారు. నాగులవంచ గ్రామానికి వైకుంఠ రథం, ఫ్రిజర్ బాక్స్, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలోని హైస్కూల్‌లో భోజనశాలను నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను నామ మాత్రపు మెయింటినెన్స్‌తో గ్రామానికి అందించడం జరిగిందన్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారించేందుకు రూ. 15 లక్షల వ్యయంతో ఐదు మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం మెడికల్ కళాశాలకు అంబులెన్స్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. ఆ అంబులెన్స్‌కు వెంటిలేటర్‌ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా మెడికల్ కళాశాలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి చేతుల మీదుగా ఖమ్మం, కొత్తగూడెం మున్సిపాలిటీలకు వైకుంఠ రధాలను ట్రస్టు ద్వారా అందించారు. త్వరలో ముస్తఫానగర్‌లో నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాజా తెలిపారు. ఏడాదికి 150 మందికి ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పనకు సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మిక్కిలినేని నరేంద్ర, నాగండ్ల దీపక్ చౌదరి, అంజిరెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు , బండి వెంకన్న, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/సుజాతనగర్:** మండల కేంద్రమైన సుజాతనగర్‌కు సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద 133వ జయంతి కార్యక్రమం భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయంతిలో పాల్గొన్న అంబేద్కర్ వాదులు , ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న సర్వ వ్యవస్థల రూపశిల్పి బహుజన బాంధవుడు అంబేద్కర్ అని, తన అపార మేధస్సుతో రాజ్యాంగం రచించి అన్ని వర్గాల ప్రజలకు సమానత్వం అందించారని, తన జ్ఞానంతో అనేక డిగ్రీలు పొంది విశ్వజ్ఞానిగా నిలిచారని , నేడు అన్ని వర్గాల ప్రజలు ఓటుని వినియోగించుకుంటూ ప్రజాప్రతినిధులుగా గెలుపొందుతున్నారంటే ఆయన కృషి ఫలితమేనని, అన్ని వర్గాల ప్రజలు ఆయన త్యాగం గుర్తించాలని, ఒక వర్గానికి ఆయనను పరిమితం చేయటం సరి కాదని, ఆయన ఆశయం కోసం అందరం ఐక్య కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షురాలు కొచ్చర్ల కమలా రాణి , కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, దళిత సంఘం మండల నాయకులు కత్తి వెంకన్న, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, సయ్యద్ మీరాబి, ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, సీతంపేట మాజీ ఉపసర్పంచ్ మంద రాజు, గార్ల రవి, గుండేటి గోపయ్య, బిఆర్‌ఎస్ నాయకులు బత్తుల రమేష్ ,అంబేద్కర్ వాది గుండేటి ఆదినారాయణ, తడికమళ్ళ దిలీప్, అంకి శెట్టి రామకృష్ణ, మురిపిటి నాగేష్, సిపిఐ మండల నాయకులు మేకల వెంకటేష్, వీర్ల దుర్గాప్రసాద్ , గద్దం రాజేందర్ ,కాకాటి బాబు ,వేల్పుల రాజు ,ఈట వెంకట సాయి, మంద చంటి ,దంసలపురి గాంధీ ,తేలూరి ఉదయ్, దంసలపూడి పవన్ ,గద్దల దుర్గారావు, తోకల వెంకటేశ్వర్లు, గుర్రం పవన్ , వేల్పుల సంతోష్ ,సిద్దెల నాగరాజు, దంసలపూడి పుల్లయ్య, కుక్క ముడి ప్రసాద్ , హమీద్, మురిపిటి కన్నయ్య , సిరిగిరి రవి , కత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోకలగూడెంలో మహాపడి పూజ



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా పోకలగూడెం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి అయ్యప్పభక్తులు గ్రామంలో స్వామివారిని ఊరేగించి, గ్రామ సేవ, పడిపూజ కార్యక్రమాలు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. పడిపూజ అనంతరం మహాఅన్నదానం కార్యక్రమం భక్తుల కోసం నిర్వహించారు. అదే విధంగా చంద్రుగొండలో సైతం మహాపడి పూజ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

# ఆశయాల కొనసాగింపే అంబేద్కర్‌కు ఘననివాళి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా**
**-సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో**
**ఘనంగా డాక్టర్ బిఆర్.అబేద్కర్ జయంతి**





**ప్రజాపక్షం/కొత్తగూడెం :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్, పోస్టాఫీస్ సెంటర్, బాబూక్యాంపు ఏరియాల్లోని అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అవమానాలు పొందిన చోటే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తిదాతగా, మహోన్నత నేతగా ఎగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరి స్ఫూర్తి అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని, ఆ రాజ్యాంగం ద్వారా లభించిన రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. నాటి సాంఘిక దురాఘతాలకు ఎదురొడ్డి దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశాడని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెల్లేందుకు కృషి చేయాలని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, కె.రత్నకుమారి, ప్రజాసంఘాల నాయకులు నిర్మల, భాగ్యలక్ష్మి , మేదిని లక్ష్మి , నాగరాజు, తాళ్ళ వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణ, గద్దం సతీష్, బాజోజు రవి, దాట్ల శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆస్పత్రిలో కరెంటు కష్టాలు

**- పనిచేయని జనరేటర్లు, ఇన్వర్టర్లు**
**- ఇబ్బందులు పడ్డ ఇన్ వార్డు రోగులు, బాలింతలు, శిశువులు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఏరియా ఆస్పత్రిని కరెంటు కష్టాలు చుట్టుముట్టాయి. విద్యుత్ నిర్వహణలో భాగంగా ప్రతీ రోజు విద్యుత్ శాఖ వారు ఉదయం 9 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోంది. ఈ కరెంట్ కోతతో ఏరియా ఆస్పత్రిలోని రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 200 పడకలతో, సకల సదుపాయాలో నిర్వహణ సాగుతున్న ఆస్పత్రికి ఇప్పుడు కష్టాలు వచ్చిపడినట్లు అయ్యింది. విద్యుత్ కోత సమయంలో ఆస్పత్రిలో సైతం విద్యుత్ నిలిచిపోయింది. ఆస్పత్రికి అనుసంధానంగా ఉన్న జనరేటర్లు, ఇన్వర్టర్లు మొరాయించడంతో పరిస్థితి అధ్వాన్నంగా మారింది. అసలే ఎండా కాలం కావడంతో విద్యుత్ సరఫరా లేక ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతినిత్యం వందలాది మంది పేషట్లు ఆస్పత్రికి వస్తుంటారు. అదే క్రమంలో పెద్ద సంఖ్యలో ఇన్ వార్డు పేషంట్లు కూడా ఉంటారు. ప్రధానంగా గర్భిణీలు, శివులు సైతం ఉంటారు. వీరంతా విద్యుత్ సరఫరా లేక ఫ్యాన్లు తిరగక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా పసిపిల్లలను లైట్ల వెలుతుర్లలో కామర్లు నమయ్యేందుకు బాక్సుల్లో ఉంచుతుంటారు. ఆ వార్డులో కూడా విద్యుత్ సరఫరా కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్తితి దాపురించిందని పలువురు పేషంట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా జనరేటర్లు, ఇన్వర్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సంస్కరణలకు ఆధ్యుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** సంస్కరణలు,సమానత్వంకు ఆధ్యుడు భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట(బైపాస్)లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన 133వ జయంతి వేడుకలను మానుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణు హాజరయ్యి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు...చిన్ననాటినుంచి సామాజిక వివక్ష,విద్యను అభ్యసించడంలో అడుగడుగున అడ్డంకులు ఎదుర్కున్నప్పటికీ కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. తన జ్ఞానాన్ని భారతరాజ్యాంగ రచించడానికి, జీవితాన్ని ,పేద,దళితవర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని కొనియాడారు. అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని మనమందరం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ రెడ్యానాయక్, బోయిన కృష్ణ, వెలుగు సుధాకర్, ప్రభుదాస్, పసుపులేటి శ్రీను, లింగం గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కనకయ్య, నందిగామ కృష్ణ, కస్తాల అంతోని పాల్గొన్నారు.

# దళిత మహిళ ఇంటికి దారి బంద్

**-అంబేద్కర్ జయంతి రోజే ఘటన**



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** దళిత కుటుంబానికి చెందిన మహిళను కులాంతర వివాహం చేసుకున్న నేరానికి ఆ కుటుంబాన్ని ఉంటున్న ఇంటికి దారికి కంచి వేసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. అంబేద్కక్ జయంతి రోజే దళిత కుటుంబాన్ని అవమానపరిచేలా అగ్రకుల వారు నడిచేదారికి అడ్డంగా కంచి వేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధిత కుటుంబ సభ్యులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో నివసిస్తున్న చింతల బాలకృష్ణ, మనిషా దంపతులు అగ్రకులాల ఇళ్ల మధ్యన ఇంటిని నిర్మించుకున్నారు. ఇంటికి వెళ్లేదారికి అమ్మిన యజమాని దారికి అడ్డంగా నాలుగు రోజుల క్రితం ఫినిషింగ్ ఏర్పాటు చేశారు. దీంతో ఆ కుటుంబం ఇంట్లోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. దీనిక ప్రధాన కారణం బాలకృష్ణ దళిత మహిళలను కులాంతర వివాహం చేసుకోవడంతో అగ్ర కుటుంబం వ్యక్తి కంచి ఏర్పాటు చేశారని దళిత మహిళ మినిషా పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో స్థానిక ఎస్ఐ మాచినేని రవి ఆదివారం గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఇంటికి అడ్డంగా కంచి వేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కోటి గోటి తలంబ్రాలు సమర్పణ



**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యా ణం సందర్భంగా భక్తులు గోటితో వలిచిన కోటి తలంబ్రాలు సమర్పించారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో సుమారు 200 మంది భక్తులు ఆదివారం భద్రాచలం చేరుకుని గోటితో వలిచిన కోటి తలంబ్రాలను స్వామికి సమర్పించారు. సంఘం అధ్యక్షులు కల్యాణ అప్పారావు గత 13 సంలుగా వరి విత్తనాలు తీసుకొచ్చి స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించి వాటిని స్వగ్రామానికి తీసుకెళ్లి ప్రత్యేకంగా నాటుతుంటారు. పండించిన ఆ ధాన్యాన్ని ఐదు రాష్ట్రాల్లోని భక్తులకు పంపిణీ చేస్తారు. మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో వాటిని కోళ్లతో వలిచి కోటి తలంబ్రాలు తయారు చేసి భద్రాద్రి రామయ్యకు సమర్పించేందుకు వస్తుంటారు. 13వ కోటిగోడి తలంబ్రాల మహాయజ్ఞంలో భాగంగా భద్రాచలం చేరుకున్న భక్తులకు అంబాసత్రంలో 108 మంది మహిళల చేత కళ్యాణం నిర్వహించిన అనంతరం భద్రాద్రి రామయ్యకు గోటితో వలిచిన కోటి తలంబ్రాలను సమర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**ప్రజాపక్షం/గుండాల :** బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మం డలంలో ఘనంగా నిర్వహించారు. ముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. మాజిసర్పంచి కోరం సీతారాములు, పాపారావు, బొమ్మెర్ల రాంబాబు మాట్లాడుతూ భారరత రత్నా భరత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శ ప్రాయమని, అనాదిగా పాతుకు పోయిన కులవ్యవస్థ,అంటరానితనం రూపుమాపారని అన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ నాయకునిగా సామాజిక సంస్కర్తగా భారతీయుల గుండెల్లో ఎన్నటికి నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, వీరన్న, మంగయ్య, జగన్, వీసం క్రిష్ణ, రామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాకలో గల సిపిఐ ఆఫీసులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జహీర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని, భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన ప్రపంచంలో మేధావుల్లో ఒకరని ఈ దేశానికి దిశా దిశ నిర్దేశించిన మేధావని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వహిద్ పాషా, స్థానిక మహిళా నాయకురాలు స్రవంతి, షబానా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ హైస్కూల్, జూనియర్ కాలేజ్ నందు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ బిఎన్‌ఆర్, హెడ్ మిస్సెస్ స్వర్ణ కుమారి డా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం బిఎన్‌ఆర్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి గొప్ప ఆదర్శనీయుడని సామాజిక ఉద్యమ నిర్మాత రాజ్యాంగ రూప శిల్పి, భారతరత్న సామాజిక న్యాయం సమానత్వం అనే సిద్ధాంతాలను ఆయన యొక్క ఆయుధాలుగా మలుచుకొన్న మహోన్నత శక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్‌ను పెళ్లి చేసుకొన్న వ్యక్తిపై కేసు

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మైనర్ బాలికలను శారీరకంగా వాడుకొని, పెండ్లీ చేసుకొన్న వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఎస్ఐ మాచినేని రవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలానికి చెందిన ఓ మైనర్ బాలికలను సమీప బంధువు గత కొన్ని నెలలుగా శారీరకంగా వాడుకొని ఇటీవల పెండ్లీ చేసుకున్నాడు. దీంతో మైనర్ తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ మాచినేని రవి బాలికను శారీరకంగా వాడుకొని, పెండ్లీ చేసుకున్న వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బాలికను చైల్డ్ హోంకు తరలించడం జరిగిందన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన మంత్రి తుమ్మల




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు. డా॥ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతోత్సవాలలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక భూమిక పోషించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు, మిక్కిలినేని నరేంద్ర, హుస్సేన్, అంజయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సాహెబ్ జయంతి సందర్భంగా కారేపల్లి సెంటర్ నందు విగ్రహానికి బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఇమ్మడి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీరా నరేష్‌నాయక్, తొగరా శ్రీను, ఆదేర్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలో పలు గ్రామాలలో ప్రజలు అంబేద్కర్ జయంతిని ఆదివా రం వాడ వాడలా జరుపుకున్నారు. గ్రామాలలో పలువురు ప్రముఖులు ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లూరు లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్ట రాగమయిలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన దేశానికే కాదు ప్రపంచానికి ఆదర్శమైన వ్యక్తి అని, భారతదేశ చరిత్రలో ఒక స్మారక వ్యక్తి అని భారతీయ సమాజానికి ఆయన చేసిన అపారమైన సేవలను భారతదేశంలో అంబేద్కర్ జయంతిగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 ను జయంతి వేడుకల ద్వారా ప్రతి ఒక్కరూ గౌరవించుకుంటూ ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు నివాళులర్పించారు.

## గెలుపే లక్ష్యంగా ప్రచారం



**ప్రజాపక్షం/భద్రాచలం :** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పలు కాలనీలు కలియ తిరుగుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజాపాలనను వివరిస్తున్నారు. దేశంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు సుపరిపాలన అందుతుందని, తద్వారా మేలు జరుగుతుందన్నారు. ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకై యువత కృషి చేయాలని తల్లాడ ఎస్సై బి.కొండల రావు సూచించారు. ఆదివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలన్నీ నడుస్తున్నాయని తెలిపారు. దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందరికీ ఆమోద్యయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించన్నారు. యువత ఆ మహనీయున్ని స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అనంతరం ఎస్సైను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావుల గోపిగౌడ్, ఎఆర్ కానిస్టేబుల్ గొర్ల సురేష్, జర్నలిస్టులు గొర్ల బాబురావు, కొత్తపల్లి విజయ్, ముఠామేస్త్రీ గొర్ల కిసింది, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/ మధిర :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దేశ ప్రజలకు ఆదర్శప్రాయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మధిర పట్టణంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలు పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, సేవా సంస్థలు, అంబేద్కర్ యువజన సంఘం, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు పట్టణంలోని చంద్రుపట్ల రోడ్డులో మట్టా యువసేన (సత్తుపల్లి ఎమ్మెల్యే) ఆధ్వర్యంలో నడుస్తున్న చలివేంద్రం నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా వేసవి దృష్టిలో ఉంచుకొని దాత సాంబశివరావు సహకారంతో పసుమర్తి చందరావు మజ్జిగ, మంచి నీరు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలోపసుమర్తి చంద్రరావు, భాగం ప్రభాకర్ రావు, ఏనుగు సత్యంబాబు, మోహన్ నాయక్, ఉబ్బన శ్రీను, దామల రాజు, దామల సురేష్, యాస శ్రీకాంత్, దార రంగా (కాంగ్రెస్ రంగా), జానబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఎమ్మెల్యే రాగమయి ఘన నివాళి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘన నివాళులర్పించారు. సత్తుపల్లి పట్టణం బస్టాండ్ మెయిన్ రోడ్ అంబేద్కర్ విగ్రహం విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేశారుజ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, అభినవ మనువు బడుగు, బలహీన వర్గాల దళితుల వైతాలీకుడు, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అందరూ జరుపుకోవాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నరసింహారావు, గాదే చెన్నకేశవరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కౌన్సిలర్స్ మందపాటి పద్మ జ్యోతి, దూదిపాల రాంబాబు, మండల, పట్టణ, కాంగ్రెస్ నాయకులు ఇనపనూరి శ్రీనివాసరావు, మహమ్మద్ కమాల్ పాషాతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సోంపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆదివారం సోంపల్లి గ్రామంలో వందలాది మంది ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా చేశారు. ఈజయంతి వేడుకలను మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావు, చర్ల ఎంపిడివో ఈదయ్య, బోళ్ల వెంకటేశ్వరరావులు ముఖ్యఅతిథులగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి తరంలో ప్రపంచ మేధావిగా అవతరించి నేటి తరానికి బంగారు భవిష్యత్తును అందించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, గాదె నర్సిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, మాజీ వార్డు సభ్యులు కనుకు సీతయ్య, పెంకే శ్రీనివాసరావు, దనుగూరి నాగేశ్వరారవు, కేసుపాక రమణ, కాకర్ల రమణయ్య, పసుపులేటి సత్యనారాయణ, నస్కూరి లక్ష్మి నారాయణ, గండూరి అజయ్, బోరెం సంపత్‌కుమార్, పండగ వెంకటేశ్వన్లు, ఇరుగు దుర్గప్రసాద్, తోకల శ్రావణ్‌కుమార్, తోకల లక్ష్మి నారాయణ, పండగ రాంబాబు, పాత్రికేయులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, బర్ల ప్రభాకర్, పండగ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో 133వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ చంద్రశేఖర్ హాజరయ్యారు. అన్నపురెడ్డిపల్లి ప్రధాన కూడలిలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతినీ స్మరించుఉంటూ యునెస్కో ఈరోజును ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ఏర్పాటు చేసినందుకు ప్రతి భారతీయుడు కూడా గర్వించదగ్గ విషయమని, ప్రపంచ మేధావి, విద్యావేత్త, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ అశయాలను యువత అదర్శంగా తీసుకొని ఉన్నత చదువులను అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో రుంజా శ్రీను, చల్లా పుల్లయ్య, చల్లా రాంబాబు, కనపర్తి కళాధర్, రుంజా నాగు, పెదగాండ్ల పుల్లయ్య, బాబు, వెంకటేశ్వర్లు, భూక్య చెన్నారావు, భాణావత్ రాము, ఇనపనూరి రాంబాబు, నాగబాబు, హరినాథ్, లక్ష్మ ణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాంద్ర ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎంఎల్ఏ జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఐరన్ స్టాండ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారం సుధీర్, ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు, సురభి రాజేష్, అనుమాల నరసింహారావు, గాడి తిరుపతిరెడ్డి, పిడియాల బుజ్జి, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, కొవ్వాకుల గిరి, యండి షబ్బీర్, మడకం శ్రీను, మడకం రవి, దుగ్గి సంపత్, రామాచారి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు గుంట్రు సాయి, అంబేద్కర్ జయంతి నిర్వాహకులు తోకల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వైరా:** వైరా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను స్థానిక ఏసిపి రెహమాన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ ఏప్రిల్14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ వారం రోజులు ఫైర్ సిబ్బంది పాఠశాలలో పెట్రోల్ బంకులు షాపింగ్ మాల్స్ పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలు పూరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, ఫైర్ ఆఫీసర్ మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి







**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఉన్న విగ్రహాలకు, కార్యాలయాల్లో చిత్ర పటాలకు పులువురు పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు.

**కలెక్టరేట్‌లో....**

అంటరాని తనాన్ని రూపుమాపేందుకు అవమానాలను ఆయుధంగా మలుచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ రోజు మహనీయుడు అంబేద్కర్‌ను తలుచుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. అంతా ఆయన అడుగు జాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. మానవాళి జీవన మనుగడు ముందుకు సాగేందుకు ఆయన చేసి కృషి ఎంతో సత్ఫలితాలు ఇస్తున్నాయని, ప్రపంచమే అంబేద్కర్‌ను మహాజ్ఞానిగా అభివర్ణిస్తోందని చెప్పారు. సామాజిక రుగ్మతలు భావితరాల మనుగడకు అడ్డురాయి కారాదని ఉద్దేశ్యంతో ఆయనహక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతీ ఒక్కరూ చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వేణుగోపాల్, రవీంధ్రనాద్, అనసూయ, ఇందిరా, సంజీవరావు, గన్య తదితరులు పాల్గొన్నారు.

**ఐటిడిఏలో....**

బహుముఖ ప్రజ్ఞాశాలి డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని ఐటిడిఏలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ బాబు మాట్లాడుతూ అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి రూపుమాపేందుకు ఆయన చేసి కృషి చిరస్మరణీయం అన్నారు. ప్రస్తుత రోజుల్లో అంతా సమానంగా జీవిస్తూ ఉన్నత చదువులు చదువుతున్నారంటే ఆయన కృషి ఫలితమే అన్నారు. అనగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను సాధనకు ముందుకు సాగాలని, ఆయన జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని రెట్టింపు ఉత్సాహంతో చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, సురేష్, కృష్ణార్జున రావు, టిపి శ్రీనివాసరావు, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిఎన్‌జిఓస్, ఆల్ ఫెన్షనర్స్ అసోసియోషన్, బ్రిలియింట్ స్కూల్, అంబేద్కర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపించారు.

**దళిత సంఘాల ఆధ్వర్యంలో....**

అంబేద్కర్ జయంతిని మహామహానాడు, దళిత మహానాడు, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని బాబా సాహెబ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సరోజ వృద్ధాశ్రమంలో ఎంఎల్‌ఏ డా. తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాడి పాల్‌రాజ్, అల్లాడి జయరాజ్, పుట్టి రవితో పాటు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

**మాలమహానాడు....**

మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంఎంల్‌ఏ పొదెం వీరయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లో మాలమహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ అధ్యక్షతన కేస్ కట్‌చేశారు. అనంతరం అనంతరం పొదెం మాట్లాడుతు అవమానాలను ఆభరణాలుగా తీసుకున్న ఆయన అడుగడుగూ పురోగతి వైపు వేసుకుంటూ ఉన్నతస్థాయికి ఎదిగారని, ఈ రోజు ప్రపంచమే ఆయనను మేధావిగా గుర్తించిందని చెప్పారు. అమెరికా వంటే సంపన్న దేశాల యూనివర్సిటీల్లో ఆయన శిలావిగ్రహాలను పెట్టి ప్రపంచ మేధావి అంటూ చాటి చెబుతున్నారని అన్నారు. ఆయన బడగుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో రాత్రులు నిద్రలేకుండా గడిపి వారి అభ్యున్నతికి కృషి చేసారని చెప్పారు.ఆయన చలువ వల్లే నేడు సమానత్వం, ఉన్నత చదువులు దక్కు తున్నాయని చెప్పారు. చదువులు తలరాతను మార్చేస్థాయి అని చెప్పేందుకు అంబేద్కరే నిదర్శనం అని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తూ ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ్మళ్ల వెంకటేశ్వరరావు, పందేళ్ల సరిత, చింతిర్యాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, ఇతర నాయకులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మహిళా అధికార ప్రతినిధి చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణప్రసాద్, మందపల్లి కోటేశ్వరరావు, వాసిరెడ్డి భాస్కర్‌రావు, చావా రామారావు, కర్నాటి అశ్విన్‌కుమార్, చావా అజయ్, కర్నాటి సీతారాములు, నల్లమల శ్రీనివాస్, దొడ్డా కృష్ణారావు, బొల్లికొండ హన్మంతు, రాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి ఎంపిలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కేసిఆర్ సారథ్యంలో అంబేద్కర్ ఆశయాలు, లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. అనంతరం జెడ్పి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రాములు నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ రాజేంద్ర, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బెల్లం వేణు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశ భవిష్యత్‌కు పునాది



**ప్రజాపక్షం/ చింతకాని :** నేటి విద్యార్థులే భావిభారత పౌరులని చింతకాని తహాశీల్దార్ రమేష్ పేర్కొన్నారు. ఆదివారం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విజయం వైపు పయనించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను, బోధనేతర సిబ్బందిని శాలువాలు, పూలమాలలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మల్లెల రవీంద్రప్రసాద్, వత్సవాయి అన్నపూర్ణ విద్యాలయం ప్రిన్సిపల్ వాసిరెడ్డి నరేంద్ర దేవ్, ప్రముఖ విద్యావేత్త విశ్రాంత, సైనిక ఉద్యోగి అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిలో కూలీలకు ఉపశమనం

**పని ప్రదేశాల్లో సౌకర్యాలు ఏర్పాటు**



**ప్రజాపక్షం/కల్లూరు:** ప్రత్యేక అధికారులు కార్యదర్శుల ఆధ్వర్యంలో కల్లూరు మండల పరిధిలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు టెంటు, గ్రీన్ నెట్టు, మంచినీరు , మెడికల్ కిట్టు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, సౌకర్యాలను గ్రామపంచాయతీలు ఆధ్వర్యంలో కూలీలందరికీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత రెండు రోజుల నుంచి గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో సౌకర్యాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరు కొండి ,ఎర్రబోయినపల్లి, పెద్ద కోరుకొండి, చెన్నూరు బత్తులపల్లి, ముచ్చారం, పేరువంచ, లింగాల, కల్లూరు తదితర గ్రామాలలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు కూలీలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల పరిధిలోని ప్రస్తుతం 3500 మంది కూలీలు పనిచేస్తున్నారని అన్నారు. పని ప్రదేశాలలో ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, వెల్లి వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు సలహాలు సూచనలు చేస్తున్నట్లు వైద్యులు నవ్య కాంత్, తబ సుంలు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**ప్రజాపక్షం/వైరా:** విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. ఆదివారం వైరాలో ఉన్న విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన స్ఫూర్తితో పిల్లలందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సీతారామ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండలంలో సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై రైతులతో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఏన్కూరుకు చెందిన పలువురు రైతులు ఆదివారం వైరాలో ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డిజైన్ మార్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతిరెడ్డి, మేడా ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మాలోతు నర్సింహారావు, గాలిబ్, గుర్రం రవి, సామేలు, రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో డా.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బోనకల్:** రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా అదివారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ కొందరి వాడు, ఓ వర్గానికో సొంతం కాదని, ఆయన అందరివాడని, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహనీయుడని కొనియాడారు. రిజర్వేషన్‌లు, హక్కులు కల్పించడమే కాకుండా, విధులను కూడా సూచించారన్నారు. దేశంలో అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకు పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ మండల నాయకులు బోళ్ల ప్రసాదరావు, మేఘ శ్రీ హస్పటల్ వైద్యులు డి సాయికుమార్, యంగల గిరి, వెంగళ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి














**ప్రజాపక్షం/ ఖమ్మం :** అంబేడ్కర్ 133వ జయంతోత్సవాలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించారు. ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్లూరు మండలం అంబేడ్కర్ నగర్‌లో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచన విధానమే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా పరిడవిల్లడానికి కారణమైందన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో....**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా ఖమ్మం అంబేడ్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా శుభ్రపర్చడంలోను, ఏర్పాట్లు చేయడంలోను అధికారులు వివక్ష పాటించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మి నారాయణ, వై.సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పిఆర్‌టియు ఆధ్వర్యంలో....**

పిఆర్‌టియు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు రెబ్బా శ్రీనివాసరావు, హుస్సేన్, సైదయ్య, జయమ్మ, విజయ, కట్టా శేఖర్ రావు, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**రాపల్లిలో ....**

రాపల్లిలో అంబేడ్కర్ 133వ జయంతోత్సవాలను యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏనుగు గాంధీ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలన్నారు. అంబేడ్కర్ ఆలోచన విధానాలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కారణమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నానబాల రామకృష్ణ, మోదుగు తిరుపతిరావు, మోదుగు శ్రీరాములు, లక్ష్మయ్య, శివకృష్ణ, రాంబాబు, బాలమర్తి దిలీప్, వెంకటకృష్ణ, సైదులు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి : ఎస్‌పి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎస్‌పి కార్యాలయంలో చిత్రపటానికి సైతం పూల మాలలు వేశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ మానవాళి మనుగడ కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని, ఆ ఫలాలు నేడు అంతా అనుభవిస్తున్నారని చెప్పారు. ఆయన ఆశయసాధన కోసం అంతా కృషి చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**సిపిఐ సంతాపం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం కార్పోరేషన్ 59వ డివిజన్ దానవాయిగూడెంకు చెందిన గుగులోత్ తరుణ్ (21) తిరుమలాయపాలెం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తరుణ్ మరిపెడ బంగ్లా నుంచి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తరుణ్ తండ్రి శ్రీనివాసరావు సిపిఐ శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారు. మృతి వార్త తెలియగానే సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు బోజడ్ల సూర్యం, పీట్ల కృష్ణ మూర్తి, బోడా వీరన్న, రామ్మూర్తి, జానిమియా తదితరులు ఉన్నారు.

## ప్రాణంమీదకు తెచ్చిన వెలి

-పోలీస్ స్టేషన్‌లో ఓ మాట.. గ్రామంలో మరోమాట
-ఎలుకల మందు సేవించిన మహిళ
-పెద్దమనుషుల తీరుపై పోలీసులకు ఫిర్యాదు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఆధునిక యుగంలో రాచరిక పోకడలు పెచ్చుమీరుతున్నాయి. అనుకూలంగా ఉంటే మన వాడు.. అలా లేకుంటే పరాయి వాడన్న విధానంలో కుల పెద్దమనుషుల పోకడలు పెట్రేగిపోతున్నాయి. కులం కట్టుబాట్ల నేపంతో వెలివేతలకు పాల్పడుతున్నారు. ఇలాంటి పోకడలతో ఓ మహిళ ఎలుకల మందు సేవించి ప్రాణం మీద కు తెచ్చుకుంది. అది కూడా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు చోటు చేసుకోవడం ప్రజాస్వామ్యాన్ని కలవరానికి గురి చేస్తుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేటలోని మందుల కాలనీలో ఓ సామాజిక వర్గానికి చెందిన బంగారు అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఇతని కుమార్తె జలగంనగర్‌కు చెందిన ఓ యువకుడికి తన కుమార్తెను ఇచ్చి వివాహం జరిపించింది. ఇటీవల ఆ యువకుడు మున్నేరు ఫ్లాడ్స్ వచ్చినప్పుడు అందులో గల్లంతయ్యి మృతి చెందాడు. ఈ క్రమంలో ఇరు కుటుంబాలలో కలహాలు ఏర్పడి తల్లివద్దకు కుమార్తె వెళ్లిపోయింది.దీనిపై మృతి చెందిన యువకుడి తల్లిదండ్రులు కుల పెద్దమనుషులతో పంచాయతీపెట్టించారు. దీనిపై బంగారుని తన కుమార్తెను,మనువరాలిని తీసుకురావాలని పంచాయతీలో పెద్దమనుషులు తీర్పుఇచ్చారు. ఈ క్రమంలో సదరు వ్యక్తి తన కుమార్తె ఎక్కడుందో తనకు తెలీదని తన కుటుంబం తనదంటూ బదులిచ్చాడు. ఆగ్రహించిన కుల పెద్దలు ఈనెల 12వ తేదీన మరోమారు పంచాయతీ పెట్టి బంగారయ్య కుటుంబంతో పాటు అతని బంధువుల కుటుంబాలు కలిపి 7కుటుంబాలను కులం నుంచి వెలివేశారు. అదేరోజు ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ పి.రామారావు పెద్దమనుషులు,వెలివేతకు గురైన కుటుంబాలను స్టేషన్‌కు పిలిపించి ఇరు పక్షాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో పెద్దమనుషులు మేమంత కలిసే ఉంటామని పోలీసులకు ఒప్పందం పత్రం ఇచ్చి ఇంటికి వెళ్లిపోయారు. తాజాగా ఆదివారం వెలివేతకు గురైన ఓ కుటుంబానికి చెందిన చెరుకుపల్లి మరియ అనే మహిళ చర్చ్‌కు వెళ్లేందుకు రావాలని,పక్కింటి వారిని కోరింది. దీనిపై వారు తాము మీతో మాట్లాడకూడదని,పెద్ద మనుషులు తీర్చు ఇచ్చారని,మాట్లాడితే రూ.50వేల జరిమానను విధిస్తారని పేర్కొన్నారు. దీంతో మనస్థాపానికి గురైన సదరు మహిళ ఎలుకల మందు సేవించడంతో గమనించి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేపిస్తున్నారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త చెరుకూరి ఉమేష్ కుల పెద్దమనుషులు సప్పిడి రాధకృష్ణ, సప్పిడి అబ్రహం, సప్పిడి వెంకటేశ్వర్లు, చెరుకురి సురేష్, చెరుకూరి ఇజ్రాయిల్, చెరుకూరి రాజాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పెద్దమనుషులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## విశ్వమానవుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్

**- నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం (పాల్వంచ) :** భారత రత్న, రాజ్యాంగ నిర్మాణ డా.బిఆర్ అంబేద్కర్ విశ్వ మానవుడని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పాల్వంచలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరాని తనాన్ని రూపుమాపేందుకు ఆయన చేసి కృషి చిరస్మరణీయం అన్నారు. దళిత కుటుంబంలో పుట్టిన ఆయన చిన్న నాటి నుండే అవమానాలు, వివక్షతకు గురయ్యారని, ఆఖరికి చదువుకునేందుకు కూడా బడిలోనికి రానివ్వని పరిస్థితిని చూశారని చెప్పారు. నెహ్రు ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, ఆయన స్త్రీల ఆస్తి హక్కు కోసం పోరాటం చేశారని చెప్పారు. చదువుపై ఉన్న మక్కువ ఆయనను ప్రపంచ మేధావిగా చేసిందని, తలరాతను మార్చేది చదువు ఒక్కటే అని, పిల్లలంతా చదువులపై దృష్టి సారిస్తే ఉన్నత జీవితాలు అనుభవిస్తారని చెప్పారు. దేశంలో బిజేపి మరో సారి అధికారంలోనికి వస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని, అనేక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడి సర్కార్ ప్రజలపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా అసమానతలు లేని సమాజ స్థాపన కోసం పోరాడే నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, డిహెచ్‌పిఎస్ నాయకులు నాగరాజు, దుగ్గిరాల సుధాకర్, విశ్వేశ్వరరావు, నరహరి, ఉపేంధర్, వెంకట్రామయ్య, సృజన్ పాల్గొన్నారు.